కలెక్టరేట్ ఏవోగా చంద్రశేఖర్

చంద్రశేఖర్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 20 : కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఏవోగా పనిచేసిన శ్రీనివాసులును అచ్చంపేట ఆర్డీవో కార్యాలయ ఏవోగా బదిలీ చేస్తూ మంగళవారం కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్‌లో ఈ సెక్షన్ సూపరిండెంట్‌గా పనిచేస్తున్న డి.చంద్రశేఖర్‌కు కలెక్టరేట్ ఏవోగా అదనపు బాధ్యతలను అప్పగించారు. అదేవిధంగా పదర మండలం తాసీల్దార్‌గా పనిచేస్తున్న సబితారాణిని ఉప్పునుంతల తాసీల్దార్‌గా, అచ్చంపేట తాసీల్దార్‌గా పనిచేస్తున్న శైలేంద్రకుమార్‌ను పదర తాసీల్దార్‌గా, పెంట్లవెల్లి తాసీల్దార్‌గా పనిచేస్తున్న జమీల్‌ను కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయ ఏవోగా, కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పని చేస్తున్న నయాబ్ తాసీల్దార్ హిమబిందును పెంట్లవెల్లి తాసీల్దార్‌గా అదనపు బాధ్యతలుఅ ప్పగించారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

వెల్దండ, డిసెంబర్ 20: మండలంలోని కుప్పగండ్ల గ్రామ పంచాయతీ గొల్లోనిపల్లి, పలుగుతండాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బుధవారం కుప్పగండ్ల నాయకుడు మట్ట పరమేశ్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులు కల్వకుర్తి ఆర్టీసీ డీపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్లోనిపల్లి, మైసమ్మపల్లుగతండాకు బస్సు సౌకర్యం లేక పోవడంతో విద్యార్థులు, గ్రామస్తులుఇ బ్బందులుపడు తున్నారన్నారు.

భక్తి శ్రద్ధలతో ధనుర్మాస పూజలు

పూజలు చేస్తున్న భక్తులు

కొల్లాపూర్, డిసెంబర్ 20: పట్టణంలోని కోదండరామస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకొని అర్చకుడు రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మాధవస్వామి ఆలయం, బండయ్యగుట్ట వేంకటేశ్వరాలయంలోను ధనుర్మాస ప్రత్యేక పూజలునిర్వ హించారు. భక్తులకుతీ ర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

నాందేడ్ మార్కెట్ యార్డు సందర్శన

నాందేడ్‌లో జొన్నలరాసులనుప రిశీలిస్తున్న ఏఎంసీ సభ్యులు

కొల్లాపూర్, డిసెంబర్ 20: కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు పాలకవర్గం సభ్యులు, అధికారులు బుధవారం మహారాష్ట్రలోని నాందేడ్ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ యార్డుకు విక్రయానికి రైతులు తెచ్చిన జొన్నలను పరిశీలించి యార్డు అభివృద్ధికి చేపట్టిన చర్యల గురించి కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్,మా ర్కెట్ కార్యదర్శిరా ములు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Anekhanpally Village కి చెందిన Badavath Shiva S/o Badavath Pujya @ Purya, aged 35 years, Occ: Business, R/o H.No.1-36, Anekhanpally Village, Bijinepally Mandal, Mahabubnagar Dist.,- **Applicant / Borrower/ Property holder** Badavath Bujji W/o Badavath Shiva, aged 30 years, Occ: House wife, R/o H.No.1-36, Anekhanpally Village, Bijinepally Mandal, Mahabubnagar Dist. **Co-Applicant** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింద అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY : Residential house plot No.18 an extent of 250 Sq.yards, in sy.no.366 situated within the limits of Vattem Village, Bijinepally Mandal, Nagarkurnool Dist., **Bounded by: East:** Plot No.9, **West:** 33 Ft. Road, **North:** Plot No.19, **South:** Plot No.17

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నకిలీ ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

కొల్లాపూర్ , డిసెంబర్ 20: నకిలీ ఎరువులు,పురుగు మందులు, విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు మండల వ్యవసాయాధికారి నాగ రాజు డీలర్లను హెచ్చరించారు. బుధవారం ప ట్టణంలోని రైతు వేదికలో కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల విత్తన, ఎరువుల డీలర్లకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నకిలీ ఎరువులు,విత్తనాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏవోఎస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్,పెంట్లవెల్లి మండలాల విత్తన, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

చెంచుపెంటల్లో ఆర్థిక వనరులకు కృషి

- పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు
- మెరుగైన వసతులు కల్పించాలి
- కేంద్ర గిరిజన సంక్షేమాభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 20 : చెంచుల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు దేశవ్యాప్తంగా దాదాపుగా రూ.24 వేల కోట్ల బడ్జెటుతో పీఎం జన్జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పీఎం– జన్‌మన్) పథకం ద్వారా లబ్ధి చేకూరేలా చెంచుల జీవన స్థితిగతుల పూర్తిస్థాయి వివరాలను సమర్పించాలని భారత ప్రభుత్వ గిరిజన సంక్షేమ అభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్, రాష్ట్రాల అధికారుల జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఢిల్లీ నుంచి తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్, అదిలాబాద్ ఖమ్మం జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన చెంచుల ప్రజలు అధికశాతం అటవీ ప్రాంతాల్లో నివసిస్తుంటారని, అందుకే దాదాపు రూ.24వేల కోట్ల బడ్జెట్‌తో 'పీవీటీజీల'ల కుటుంబాలు, ఆవాసాలను రహదారులు, టెలి కమ్యూనికేషన్లు, విద్యుత్, సురక్షిత గృహాలు వంటి ప్రాథమిక సౌకర్యాలతో అనుసంధానించే ప్రణాళికలు అందజేయాలన్నారు. ముఖ్యంగా చెంచులకు పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణల మెరుగైన లభ్యతసహా సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వీటితో పాటు కేంద్ర ప్రభుత్వంలోని 9 మంత్రిత్వశాఖల పరిధిలో గల 11 ప్రస్తుత కార్యక్రమాల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలు చేస్తుందన్నారు. అందులో పీఎంజీఎస్‌వై, పీఎంజీఏవై, జల్ జీవన్ మిషన్లను మారుమూల ఆవాసాలు వర్తింపజేసేలా కొన్ని పథకాలను అమలుకు ప్రణాళికలను రూపొందించి అందజేయాలని కోరారు. దీంతోపాటు 'పీఎంజేఏవై చెంచు ప్రజల ఆరోగ్య రక్తహీనత వ్యాధి నిర్మూలన, క్షయ నిర్మూలన, వందశాతం రోగనిరోధక టీకాలు, పీఎం సురక్షిత మాతృత్వ యోజన, పీఎం మాతృ వందన యోజన, పీఎం పోషణ్, పీఎం జన్‌ధన్ యోజన తదితర వాటిని సంతృప్త స్థాయిలో అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్ ఐటీడీఏ పరిధిలోని నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ, వికారాబాద్ జిల్లాల పరిధిలోని 26 మండలాలు, 150 గ్రామపంచాయతీలు, 4,259 హేబిటేషన్స్ 14,371 మంది చెంచు ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని, అందులో పురుషులు 7,112 మంది మహిళలు 7259 మంది ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో 8 మండలాల పరిధిలో 88 గ్రామాలు 69 పంచాయతీల్లో 8,784 మంది చెంచు ప్రజలు ఉన్నారని, అందులో 4,341 మంది పురుషులు 4,443 మంది మహిళా చెంచులున్నారని తెలిపారు. చెంచుల సుస్థిర జీవనోపాదుల కల్పనకు సమగ్ర సమాచార వివరాలు సేకరించామని తెలిపారు. అదేవిధంగా నల్లమల అటవీ ప్రాంతంలో 20 చెంచుగుడాలు టైగర్ రిజర్వ్ జోన్ పరిధిలో ఉన్నాయని, విద్యుత్ ఏర్పాటుకు అవకాశం లేని కారణంగా సోలార్ ద్వారా విద్యుత్ ఏర్పాటు చేశామని, చెంచు గృహాల నిర్మాణాలతో పాటు మంచినీటి వసతి కల్పించామని తెలిపారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ విద్య, వైద్యం అంగన్‌వాడీ, విద్యుద్దీకరణ, మంచినీటి రహదారులు గృహ నిర్మాణం తదితర అంశాలపై ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 25వ తేదీ నాటికి సంపూర్ణ నివేదికల ప్రణాళికలు పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్‌తూ, మిషన్ భగీరథ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్, నాగర్‌కర్నూల్ నుంచి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, గిరిజన సంక్షేమ శాఖాధికారి కమలాకర్‌రెడ్డి, జీసీసీ మేనేజర్ సంతోశ్ , డీఈవో గోవిందరాజులు, జిల్లా అధికారులు, జెడ్పీ సీఈవో ఉష, డీఆర్డీఏ నర్సింగ్‌రావు, ఐటీడీఏ అధికారి జాఫర్‌హుస్సేన్, లక్ష్మయ్య ఇతర ఉన్నతాధికారులు ఆయా ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్, జిల్లా అధికారులు

ఎన్నికల అభ్యర్థులు ఖర్చుల వివరాలు అందజేయాలి

అవగాహనస దస్సులో మాట్లాడుతున్నకలె క్టర్ఉ దయ్‌కుమార్

- 30 రోజుల్లో అకౌంట్ సమర్పించాలి
- 29 నుంచి అబ్జర్వర్ ఖర్చుల పరిశీలన
- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 20 : జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 43 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు నిర్ణీత తేదీలోగా పూర్తిస్థాయి అకౌంట్స్, ఎన్నికల వ్యయ వివరాలను జనవరి 2వ తేదీ వరకు అందించాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులవుతారని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మూడు నియోజకవర్గాలకు చెందిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలు నిలిచిన అభ్యర్థుల ప్రతినిధులతో ఎన్నికల్లో ఖర్చు చేసిన లెక్కల అకౌంట్స్ వివరాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల వ్యయంపై కఠిన నిబంధనల ప్రకారం బిల్లులు, వోచర్లతో సహా లెక్కచూపించాలన్నారు. విఫలమైతే మూడేండ్ల కాలానికి అనర్హత వేటు పడుతుందన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల కమిషన్‌కు ఖర్చు వివరాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన 30 రోజుల్లోగా అభ్యర్థి ఖర్చుల వివరాలు పూర్తిస్థాయిలో లెక్కలతో సమర్పించాలన్నారు. లేదా ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 10–ఏ నిబంధన కింద కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు. మూడేండ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తుందన్నారు. ఎన్నికల్లో కొత్తగా పోటీ చేసిన అభ్యర్థులు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాల అకౌంట్స్ సమర్పించడానికి సందేహాలు ఏమైనా ఉంటే రేపటి నుంచి ఈనెల 28వ తేదీ వరకు ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఎన్నికల సహాయ వ్యయ అధికారులు అందుబాటులో ఉంటారని వారికి చూయించి లెక్కలను సరిచూసుకోవాలని సూచించారు. ఈ నెల 29వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు 4 రోజుల పాటు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో కేంద్ర ఎన్నికల ఎక్స్‌పిండిక్చర్ అబ్జర్వర్ భేరారామ్ చౌదరి అకౌంట్స్ పరిశీలన చేస్తారని, ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా పూర్తిస్థాయి లెక్క పక్కాగా ఉండాలన్నారు. ప్రతి వ్యయానికి సంబంధించిన రశీదులు, వోచర్లు తప్పకుండా పెట్టుకోవాలన్నారు. అభ్యర్థి చివరగా సమర్పించే ఖర్చుల వివరాలతో పాటు వీటిని జతపర్చాలన్నారు. ఎన్నికల నిబంధన 1961 ప్రకారం వోచర్లు, బిల్లులు చూపకుంటే చర్యలకు అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. పోటీలు ఖర్చు చేసిన లెక్కల అకౌంట్‌ను ఎలా సమర్పించాలో అనే అంశంపై అధికారులు అభ్యర్థులు, అభ్యర్థుల ప్రతినిధుల ఏజెంట్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా ఆడిట్ అధికారులు శ్రీనివాస్‌బాబు, శ్యాంబాబు, ఏఈవోలు రాజశేఖర్‌రావు, శ్రీరాములు, రవికుమార్, మన్సూర్‌ఖాన్, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు , ఎన్నికల అధికారులు ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీమాచెక్కునుఅం దజేస్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 20 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అండగా నిలిచారు. మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకు చెందిన కాళ్ల శివుడు కుటుంబానికి రూ.2లక్షల ప్రమాదబీమా చెక్కును మృతుడి భార్య గీతకు చెక్కును బుధవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో సభ్యత్వం పొందడంతో రూ.2లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుమలత గంగాధర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బాదం రమేశ్, మున్సిపాల్ వైస్‌చైర్మన్ బాబురావు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం చేయాలి

- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 20 : రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా తయారీతో పాటు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కలెక్టర్లను ఆదేశించారు. ఆయన బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓటర్ల నమోదు ప్రక్రియను సంబంధిత బీఎల్వోల ద్వారా పకడ్బందీగా చేపట్టినట్లు వివరించారు. ఓటర్ల నమోదు మార్పులపై వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ సీతారామారావు, నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జి ఆర్డీవో రామిరెడ్డి, అచ్చంపేట ఆర్డీవో గోపిరామ్, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్‌అలీ ఇతర అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్ని కల అధికారి వికాస్‌రాజ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC మెమో పోయినది
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా **మూడావత్ స్నేహ** S/o **క్రాంతికుమార్** R/o అంకిరోనిపల్లి గ్రామం, అచ్చంపేట మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా తేది:17-12-2023 నాడు హైదరాబాద్ నుండి అచ్చంపేటకు RTC బస్సులో ప్రయాణం చేయు క్రమంలో నా యొక్క ఒరిజినల్ **SSC మెమో** పోయినది. ఎవరికైన దొరికితే సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు.
Cell: 7601056816

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటవని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నేటినుంచి మహాపిరమిడ్‌లో ధ్యాన మహాయాగం

కడ్తాల్: ధ్యానం చేయడానికి సిద్ధమైన సభ ప్రాంగణం

కడ్తాల్, డిసెంబర్ 20: మండలంలోని అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని కైలాసపురి మహేశ్వర మహాపిరమిడ్‌లో పిరమిడ్ స్పిరిచ్చువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం నుంచి 31వరకు ప త్రీజీ ధ్యాన మహాయాగం–2 సభలు నిర్వహించనున్నట్లు పిరమిడ్ ట్రస్టుచైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 11రోజుల పాటు నిర్వహించే సభలకు ఏర్పాట్లు పూర్తిచేశామని, వివిధ ప్రాంతాల నుంచి పిరమిడ్ మాస్టర్లు, అధ్యాత్మిక వేత్తలు, ధ్యాన గురువులు హాజరవుతున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ధ్యానులకు పిరమిడ్ ఆవరణలో ఉచితవసతి, భోజన సదుపాయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాతో పాటు ధ్యాన కార్యక్రమాలు వీక్షించేందుకు ప్రత్యేక ఏ ర్పాట్లు చేసినట్లు తెలిపారు. గురువారం సా యంత్రం పత్రీజీ సతీమణి స్వర్ణమాల జ్యోతి ప్రజ్వలన చేసి మహా సభలను ప్రారంభిస్తారన్ డ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు సంగీత విద్యాంసులచే అఖండ ధ్యానం, సుభాశ్ పత్రీజీ వీడియో సందేశం, ఉదయం 10 గంటల నుంచి రాత్రి9గంటల వరకు ప్రవచనాలు, గురువుల సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

పూజలుని ర్వహిస్తున్న భక్తులు

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 20: మండల కేంద్రంలో అయ్యప్ప నామస్మరణ మార్మోగింది. మార్కండేయస్వా మి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి పడిపూజ భ క్తి శ్రద్ధలతో నిర్వహించారు. మాలధారులు అయ్యప్పస్వా మికి అభిషేకం, పూజలు నిర్వ హించారు. అనంతరం స్వాములు, భక్తు ల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అశోక్ గౌడ్, తిరుపతయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడిచదవ వాలి

సమావేశంలో మాట్లాడుతున్నడీ ఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 20 : విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎంలత అధ్యక్షతన జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి గణిత ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ హాజరయ్యారు.

రెమ్యునరేషన్ చెల్లించాలి

గత పదోతరగతి పరీక్ష స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల్లో పని చేసిన ఉపాధ్యాయుల రెమ్యునరేషన్ చెల్లించాలని బుధవారం డీఈవో గోవిందరాజులుకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఘనంగా సెమీక్రిస్మస్

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 20 : మండలంలోని మార్చాల సత్యసాయిన గర్ చర్చిలో బుధవారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వివిధ వేశాధారణతో చిన్నారులు నృత్యాలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదిన విశిష్టతను, ఏసు ప్రభువు సంబంధించిన గీతాలను ఆలపించారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 20 : 2022–23 సంవత్సరంలో పదోతరగతి, ఇంటర్మీడియట్ ఆపైన చదివి పాసైన ఎస్సీ విద్యార్థులు 2023–24 సంవత్సరంలో ఇంటర్మీడియట్, డిగ్రీ ఆపైన చదువుతున్న అర్హత కలిగిన వారు, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాంలాల్ ప్రకటనలో తెలిపారు. కొత్తవారు, రెన్యూవల్ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు, కళాశాలల యాజమాన్యం ఈపాస్ వెబ్‌సైట్ http:// telangana epass. cgg.gov. in లో ఈనెల 31వ తేదీవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

అప్పలపేరుతో పథకాలకు ఎగనామం

వంగూరు, డిసెంబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల పేరుతో ప్రజలకు అందించే ఉచిత పథకాలకు ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ బుధవారం ప్రకటనలో విమర్శించారు. శాసనసభలో శ్వేతాపత్రం విడుదల చేసి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత 10ఏండ్లలో జరిగిన అభివృద్ధిని మరిచిపోవడం బాధాకరమన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కొల్లాపూర్, డిసెంబర్ 20: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో చెన్నమ్మ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతి నుంచి డిగ్రీ విద్యార్హత గల 18 నుంచి 35ఏండ్ల లోపు యువతకు సూపర్‌వైజర్/ల్యాండ్ సర్వే, ఎలక్ట్రీషియన్ , ప్లంబింగ్, శానిటేషన్, టైలరింగ్(స్త్రీలకు మాత్రమే) ,పెయింటింగ్,డెకరేషన్‌లో మూడు నెలలపాటు భోజన, వసతితో ఉచిత శిక్షణ ఉంటుందన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

అమ్రాబాద్, డిసెంబర్ 20 : నల్లమలలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. సీఐ ఆదిరెడ్డి, ఈగలపెంట ఎస్సై వరమల్లు కథనం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన బేతి ప్రభాకర్(34) ఈ నెల 16న ఇంటి నుంచి స్కూటీపై నల్లమల ప్రాంతానికి వచ్చి 17వతేదీన భార్య శ్రీలక్ష్మికి తాను తప్పు చేశాను పిల్లలు జాగ్రత్త అంటూ ఫోన్‌ద్వారా మెసేజ్ పంపించాడు. అనంతరం దోమలపెంట సమీపంలోని వజ్రాల మడుగు దగ్గర లోయలోపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శవపరీక్ష అనంతరం